శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నాడు-నేడు పనులను పరిశీలించిన జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ



**నెల్లూరు అర్బన్,ఏప్రిల్20,ప్రభాతవార్త** జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ నెల్లూరు రూరల్ మండలం పొట్టేపాలెం లోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు.అక్కడ ఉన్న నాడు-నేడు పనులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలనందు నూతనంగా నిర్మిస్తున్న భవనాలను సందర్శించి నాణ్యతాపరమైన ప్రమాణాలు పాటించాలని సూచించారు.పాఠశాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.క్రమశిక్షణ మరియు పరిశుభ్రత విద్యార్థులకు విద్యార్థి దశ నుంచి అలవరుచుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి అధ్యాపకుల విధానం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు.అలాగే మధ్యాహ్న భోజనపథకం కింద అందిస్తున్న భోజనం గురించిఅడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజన పథకం నిర్వహకులకు రుచికరమైన ఆహారాన్ని వండి విద్యార్థులకు అందించాలని సూచించారు.అనంతరం పొట్టేపాలెం సచివాయలయాన్ని పరిశీలించారు.సచివాలయ సిబ్బంది అందరూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సకాలంలో వారికి అందేలా చూడాలని సూచించారు.

## ఎస్పీతో ఆదాల భేటి



**నెల్లూరు క్రైమ్,ఏప్రేల్20, ప్రభాతవార్త:** నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ కె తిరుమలేశ్వరరెడ్డిని నెల్లూరు ఎం.పి ఆదాల ప్రభాకర్‌రెడ్డి కలసి పుష్పగుచ్ఛం అందించారు. నెల్లూరు రూరల్‌పరిధిలో పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేకనిఘా వుంచాలని జిల్లా ఎస్.పిని కోరారు. ఆదాల వెంట విజయాడైరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియలో జాప్యాన్ని సహించేది లేదు



**నెల్లూరు అర్బన్,ఏప్రిల్20,ప్రభాతవార్త** జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియలో ఎటువంటి జాప్యం సహించేదిలేదని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణ్ పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్లోని వారి ఛాంబర్‌లో ఇరిగేషన్ ప్రాజెక్టులకు చెందిన భూసేకరణపై ఇరిగేషన్ అధికారులు,స్పెషల డిప్యూటీ కలెక్టర్‌తో సమీక్ష నిర్వహించారు.వివిధ ప్రాజెక్టులకు చెందిన భూసేకరణ ప్రక్రియ పెండింగ్‌లో ఉన్న కారణాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరినారాయణ్ మాటాడుతూ భూసేకరణ ప్రక్రియ విజయవంతం కావాలంటే,ఆయా ప్రాంతాల రైతులతో అనుబంధం ముఖ్యమన్నారు.క్షేత్రస్థాయిలో తరచుగా పర్యటించి ఆయా ప్రాజెక్టుల వల్ల ఉపయోగాలను వివరించి రైతులకు నచ్చజెప్పాల్సిన అవసరం ఉందన్నారు.స్థానిక నాయకత్వంతో కూడా మాట్లాడి,అవసరమైన సందర్భంలో ఆయా శాసనసభ్యులతో సమావేశమవ్వాలని సూచించారు.భూసేకరణ ప్రక్రియ ఆలస్యమయ్యే కొద్దీ రైతులు నష్టపోతారన్నారు.రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ప్రాజెక్టుల పరిధిలోని డికెటి భూములు,చుక్కల భూములు,ప్రభుత్వ భూములను సేకరించే ప్రక్రియలో చోటు చేసుకున్న ఆలస్యాన్ని సహించబోనన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర రోణంకి కూర్మనాధ్,తెలుగుగంగ ప్రాజెక్టు సి ఇ హరినారాయణరెడ్డి,సోమశిల ప్రాజెక్టు ఎస్ఇ వెంకట రమణారెడ్డి,ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమోహన్,ఎస్‌డిసిలు పాల్గొ న్నారు.

## మున్వర్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా అందజేసిన ఎంపీ ఆదాల



**నెల్లూరు సిటీ,ఏప్రిల్20,ప్రభాతవార్త** పవిత్రమైన రంజాన్ మాసంలో పేదలు పండుగ జరుపుకోవడానికి సరుకులు ఇవ్వడం ఎంతో పుణ్యకార్యమని నెల్లూరు ఎంపీ రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.పరివార్ హోటల్లో మున్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పేదలకు సేమియా,చక్కెర పంపిణీ కార్యక్రమంలో ఎంపీ ఆదాల పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మున్వర్ తనకు సుపరిచితులని పలు సేవా కార్యక్రమాలు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ స్ఫూర్తి మరింత మందికి సహాయం చేసేందుకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.ఇంత మంచి పని చేస్తున్న మున్వర్ భాయ్‌ని అభినిందించారు.ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్‌యాదవ్,నూనె మల్లికార్జున యాదవ్,వైసీపీ నేతలు స్వర్ణ వెంకయ్య,కోటేశ్వర్‌రెడ్డి,రాజేష్,మేఘనాధ్ సింగ్,సమీర్‌ఖాన్,మైపాడు అల్లాబక్షు,సంగం షఫీ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక సిబ్బంది సేవలు భేష్



**ముత్తుకూరు,ఏప్రిల్20,ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టు అగ్నిమాపక సిబ్బంది సేవలను సిఒఒ సంజయ్ కొత్త కొనియాడారు.79వ జాతీయ అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం సాయంత్రం ఆదాని కృష్ణపట్నం పోర్టులో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణపట్నం పోర్టు సీఓఓ సంజయ్‌కొత్త పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాని కృష్ణపట్నం పోర్టు అగ్నిమాపక సిబ్బంది సేవలు అద్భుతంగా పనిచేస్తుందని ఆయన వారి సేవలను కొనియాడారు.ముందుగా వారోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలుసంబంధించి ఫోటో ఎగ్జిబీషన్ ఆయన తిలకించారు.అలాగే అగ్నిమాపక పరికరాలను పరిశీలించి వాటి పని విధానాన్ని తెలుసుకున్నారు.అనంతరం ఆదాని కృష్ణపట్నం పోర్టు ఫైర్ సిబ్బంది లైవ్‌లో చేసినటువంటి కార్యక్రమాలను తికలించారు.వంటశాలలో ఏర్పడే అగ్నిప్రమాదాలను ఏ విధంగా అరికట్టాలి,అలాగే గ్యాస్ పైప్ లైన్లు,పెట్రోల్ బంక్‌లు వంటి వాటిలో ఏర్పడే అగ్ని ప్రమాదాలను ఎలా ఎదుర్కొనాలి.భవనాల్లో ఏర్పడే అగ్ని ప్రమాదాల నుంచి ప్రజలను సురక్షితంగా ఎలా కాపాడగలగాలి అనే కార్యక్రమాలను ఆదాని కష్టపడి ఫైర్ సిబ్బంది మాడ్రిలను ప్రదర్శించారు.వారోత్సవ సందర్భంగా అదాని కృష్ణపట్నం పోర్టులోని వివిద విభాగాల్లో అగ్నిమాపక ప్రమాదాలపైఅవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అలాగే పోర్టు పరిసర ప్రాంత గ్రామాల్లో ప్రజలకు అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనుకోని సంఘలనలో అగ్ని ప్రమాదం సంభవిస్తే ఎలాంటిచర్యలు తీసుకోవాలి వంటి వాటిపై అవగాహన కల్పించానట్టు సిఓఓ ఈ సందర్భంగా తెలిపారు.ఆదాని కృష్ణపట్నంపోర్టు అగ్నిమాపక సిబ్బందికి ఈ సందర్భంగా ప్రతిభ చూసిన వారికి బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో పోర్టు అగ్నిమాపక సిబ్బంది హెడ రవీంద్రనాథ్,అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ,సెక్యూరిటీ హెడ్ వెంకటేష్‌భాస్కర్,సేఫ్టీ హెడ్ రామకృష్ణ,మనోహర్‌బాబు,వెంకటేశ్వర్లు,గంగాసతీష్, శ్రీనివాసులు,రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి



**కావలి రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కావలి డివిజన్ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి కె.సుధాకర్ తెలిపారు. కావలి వెంగళరావునగర్‌లోని బిసి బాలుర కళాశాల వసతి గృహాన్ని, బిసి బాలికల వసతి గృహాలను ఆయన గురువారం సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని, వసతులను, హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులకు పరీక్షలు జరుగుతుండటంతో విద్యార్థులకు, వసతి గృహ సంక్షేమ అధికారులకు తగిన సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పరీక్షలు రాసేటప్పుడు విద్యార్థులు ఎటువంటి వత్తిడులకు లోనుకాకుండా పరీక్షలు ప్రశాంతంగా రాసి మంచి మార్కులు సాధించి వసతి గృహానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు.

ప్రతి ఒక్కరిపైన వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి శ్రద్ధగా చదివించాలన్నారు. ఏమైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులను కోరారు. 10వ తరగతి పరీక్షలు రాసిన వారు బిసి గురుకుల పరీక్షలు రాసి ఇంటర్‌లో ఉచిత ప్రవేశం పొందేటట్లు చూడాలని సంక్షేమ అధికాలకు తెలిపారు.ఈ అవకాశాన్ని పది పరీక్షలు రాసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమావాస్యపూజలు శక్తి దేవతకు ప్రీతికరం




**కలువాయి ఏఫ్రిల్ 20 ప్రభాతవార్త** అమావస్యనాడు నిర్వహించే యజ్ఞహోమాదిపూజలు శక్తి దేవతలకు ఎంతో ప్రీతి కరమని అదే విధంగా గ్రామానికి కూడా ఎంతో మేలు అని పండితులు ప్రసన్నకుమార్ తెలిపారు. ప్రతి అమావస్యనాడు గ్రామ సుభిక్షం కొరకు గ్రామ శక్తి స్వరూపిణి శ్రీకలువాయమ్మ దేవస్దానం నందు దేవి మూల మంత్ర హోమాలను నిర్వహించే కార్యక్రమంలో భాగంగా గురువారం అమ్మవారి దేవస్దానం నందు మహాగణపతి నవగ్రహ,మృత్యుంజయ,మహాలక్ష్మీ మూల మంత్ర హోమాలను కలువాయమ్మ దేవస్దానం ఆద్వర్యంలో నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఉభయకర్తలుగా అన్నలూరు గిరిబాబు,వెంకటరమణమ్మ దంపతులు వారి కుటుంబసభ్యులు వ్యవహారించారు .తెలుగు సంవత్సరంలో తొలి అమావస్య క్షేత్ర బహుళ అమావస్య అనేది శ్రీ మహావిష్ణువుకి మహాలక్ష్మీకి ఎంతో ప్రీతికరం కనుక లక్ష్మీదేవి హోమాలను నిర్వహించడం జరిగింది.

# టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు




**నెల్లూరు ఏప్రిల్ 20, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలను టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సంబరాలు అంబరాన్నంటాయి. సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, బీద.రవిచంద్రలు కేకు కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. టీడీపీ కార్యాలయం పండుగ వాతావరణాన్ని తలపించింది. అజీజ్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో దాదాపు 105 మంది టీడీపీ కార్యకర్తలు, చంద్రబాబునాయుడు అభిమానులు, ఎన్టీఆర్ అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీమంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే కంభం.విజయరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిలు పాల్గొని పలువురుకి రక్తదాత గుర్తింపు సర్టిఫికేట్లను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మొదటి నుండి తన జీవితాన్ని పేదలు, సమాజసేవకు అంకితం చేశారన్నారు. 8ఏళ్ళుగా ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రభుత్వంలో కీలకపాత్ర పోషించాడన్నారు. దేశ రాజకీయ చరిత్రలో ఇంత కష్టపడి పనిచేసిన నాయకుడు మరొకడు లేడన్నారు. విజన్ 2020 అంటే ప్రస్తుతం హైదరాబాద్‌ని చూస్తే అర్ధం అవుతుందన్నారు. వైసీపీ అరాచకపాలనతో సంక్షోభంలో చిక్కుకుపోయిన రాష్ట్రాన్ని కాపాడగలిగిన ఏకైక నాయకుడు చంద్రబాబన్నారు. చంద్రబాబు, లోకేష్‌లు నిరంతరం ప్రజల మధ్యలో ఉంటే జగన్ కుటుంబసభ్యులు జైల్లో ఊచలు లెక్కపెడుతున్నారన్నారు. అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఈ రాష్ట్రాన్ని చంద్రబాబుకే సాధ్యమన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ, ఏ ముఖ్యమంత్రి చేయని ఆలోచనలకు భిన్నంగా టెక్నాలజీతోపాటు అన్ని రంగాల్లో ఏపీ 20ఏళ్ళు రాష్ట్రం ముందుండాలని తపించాడన్నారు. ఈ వేడుకల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి పేరు పేరునా వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో పనబాక.భూలక్ష్మి, సాబీర్‌ఖాన్, వేమిరెడ్డి.పట్టాభిరామిరెడ్డి, దొడ్డపనే రాజానాయుడు, మన్నెం.పెంచలనాయుడు, కనపర్తి.గంగాధర్, కప్పిర.శ్రీనివాసులు, కప్పిర.రేవతి, హరిబాబు, పూడి.ఆనంద్‌బాబు, కందిరాజు.వెంటకసుబ్బరాజు, శ్రీదేవి, సుశీలమ్మ, ఖాదర్‌బాషా, మహేంద్రరెడ్డి, కంటే.సాయి, మామిడాల.మధు, అన్నం.దయాకర్‌గౌడ్, బివి.లక్ష్మి, ఆసిఫ్‌పాషా, కొండ.ప్రవీణ్, కొమారి.విజయ, వనజారెడ్డి, అబిదాసుల్తానా, అల్లాబక్ష్, బ్రహ్మంగుప్తా, కందిరాజు.వెంటకసుబ్బరాజు భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రజల్ని మోసం చేసింది...జగనన్న పాలన ప్రజలకు అండ



**కావలి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ ప్రజల్ని మోసగించిందని అందువల్లె ప్రజలు జగనన్నకు బ్రహ్మరథం పట్టి అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు ఇచ్చారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణ వైకుంఠపురం 35వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గురువారం నిర్వహించారు. ఇంటింటికి ఆయన వైసిపి నేతలతో వెళ్లి జగనన్న మూడు సంవత్సరాలలో ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందన్నారు. జగనన్న పాలనలో అర్హులందరికి అన్ని విధాల ఆదుకోవడం జరిగిందన్నారు. గడపగడపలో ప్రజలు ఊహించని రీతిలో బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో మళ్లీ సియంగా జగన్మోహన్‌రెడ్డే గద్దెనెక్కడం ఖాయమన్నారు. పేద ప్రజలు నివసిస్తున్న ఈ వార్డులలో రోడ్లు, కాలువలు నిర్మిస్తామన్నారు. ప్రజల సమస్యల్ని నేరుగా తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. కావలి పట్టణాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు తీయిస్తామన్నారు. ఈ కార్యక్రమం వార్డుల ఇన్‌చార్జులు గుడ్లూరు మాల్యాద్రి, ఏగూరి పుల్లయ్యల ఆధ్వర్యంలో జరిగాయి. వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనపర్తి రాజశేఖర్, కనమర్లపూడి వెంకట నారాయణ, పరుసు మాల్యాద్రి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సామాన్యుడి సంక్షేమమే ముఖ్యమంత్రి లక్ష్యం



**మర్రిపాడు,ఏప్రిల్20ప్రభాతవార్త:** సామాన్య ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రనధాన లక్ష్యమని అందుకు ప్రతి ఒక్కరికి సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందిస్తూ వారిని వృద్ధిలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని చుంచులూరు సచివాలయ పరిధిలోని చుంచులూరు, కొత్తపల్లి, రాజుపాళెం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనకు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. కొత్తపల్లి గ్రామస్తులు 20సంవత్సరాలుగా తాము విద్యుత్ సమస్యను ఎదుర్కొంటున్నామని అనేక ప్రభుత్వాలు మారినా తమ సమస్య తీరలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఒక్కో సచివాలయ పరిధిలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి 10కోట్ల నుండి 18కోట్ల రూపాయల వరకు సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందజేశారన్నారు. గ్రామంలో పలువురు రెవెన్యూ సమస్యలను తమదృష్టికి తీసుకురాగా శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం వేదికగా జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ తమ రెవెన్యూ సమస్యలను తెలుపుకొని పరిష్కరించుకోవచ్చన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ముమ్మరంగా ప్రజల్లోకి తిరుగుతున్నామని, ప్రజలంతా సంక్షేమ పథకాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని , అభివృద్ధి పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయని మరోమారుముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి తెలిపారు.

## వైసీపీ పాలనలో బీసీలకు పెద్దపీట



**నెల్లూరు సిటీ, ఏప్రిల్20, ప్రభాతవార్త** వైసీపీ ప్రభుత్వ పాలనలో బీసీలకు పెద్దపీట వేస్తున్నారని మాజీమంత్రి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు.నెల్లూరు సిటీ ఎనిమిదవ డివిజన్ గాండ్ల వీధి తానా వీధి,మసీదు వీధి తదితర ప్రాంతాల్లో స్థానిక నేతలతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 109వ రోజులో భాగంగా పర్యటించారు. ఇంటింటికి వెళ్లి పేరుపేఉనా పలకరించారు.వైసీపీ పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలు వివరించాఉ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ నెల్లూరులో ఏర్పాటు చేసిన బీసీ సదస్సులో టిడిపి బీసీలకు పెద్దపీట వేసిందని అచ్చంనాయుడు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.ముఖ్యమైన శాఖామంత్రిగా,రాజ్యసభ సభ్యునిగా బీసీలను నియమించిన ఘనత వైసీపీకే చెందుతుందని గుర్తు చేశారు.గత ఎన్నికల్లో బీసీని ఓడించేందుకు టిడిపి వందల కోట్లు ఖర్చు చేసిందన్నారు.ఇకనైనా ప్రజలను మోసగించడం మానుకోవాలని ప్రజలు అన్ని గమనిస్తున్నారని హితవు పలికారు.అనంతరం అరుంధతీపాలెంలో 43లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ టాయిలెట్స్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొగళ్ళపల్లి కామాక్షిదేవి,వైఎస్ఆర్‌సిపి నాయకులు దొంతాల రఘు,పప్పు సాయి,తదితరులు పాల్గొన్నారు.

## జువ్వలదిన్నెలో ఎం.ఎల్.ఎకి ఘనస్వాగతం



**బిట్రగుంట,ఏప్రేల్20,ప్రభాతవార్త:** బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో గడప,గడపకు మనప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎం.ఎల్.ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికారు.గడప,గడపు మనప్రభుత్వ కార్యక్రమం 107రోజు కార్యక్రమంలో భాగంగ మూడవరోజు ఆయన గురువారంపర్యటించారు.ఈసందర్భంగ మాట్లాడుతు ప్రజల కనుగుణంగ ప్రజల సమస్యలను గుర్తించడంకోసం వారిఅవసరాలు తీర్చడంకోసం ప్రతిష్టాత్మకంగ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు.గడచిన మూడు సంవత్సరాలుగ తాము ఏమిచేశామో తెలియజేయడంతోపాటు ఇంకను ఏంకావాలో తెలుసుకొనే ఈకార్యక్రమానికి అపూర్వ స్పందన కనపడుతుందన్నారు.ప్రతి ఇంటికి సంక్షేమపదకాలు అందేల సిచివాలయ సిబ్బంది,వాలంటీర్లు ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు. అంతకుముందు ఆలయాలలో ప్రత్యేకపూజలు ప్రజలు ఎం.ఎల్.ఎను సన్మానించడం జరిగింది ఆయన వెంట మండలపార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు,ఎం.పి.టి.సి సభ్యులు ఎకె సుందర్‌రాజు,ప్రజాప్రతినిదులు ఇంచార్జ్ తహసిల్దార్ జి.వెంకటేశ్వర్లు,పలువురు పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రధాత చంద్రబాబు



**వరికుంటపాడు,ఏప్రేల్20,ప్రభాతవార్త:** ఆంద్ర రాష్ట్రాన్ని అభివృద్ధివైపు నడిపించి అన్ని రంగాలలో ముందంజలో నిలిపిననేత నారాచంద్రబాబునాయుడని టి.డి.పిమండల కన్వీనర్ చంద్రా మధుసూదన్‌రావు అన్నారు.గురువారం మండలంలోని తిమ్మారెడ్డిపాళెం సెంటర్‌లో మాజీముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను చంద్రా మధుసూదన్‌రావు ఆద్వర్యంలో ఘనంగ నిర్వహించారు.ముందుగ కేక్‌ను కట్‌చేసి చంద్రబాబు నిండు నూరేళ్ళు జీవించి రాష్ట్ర అభివృద్ధికి కృషిచేయాలని ఆకాంక్షిస్తూ వేడుకలను ఘనంగ నిర్వహించారు.ఈసందర్భంగ మధుసూదన్‌రావు మాట్లాడుతు ఆనాడు ఉమ్మడి ఆంద్రప్రదేశ్‌లో ఐ.టిరంగాన్ని చంద్రబాబునాయుడు తీసుకురావడంతోనే నేడు గ్రామగ్రామాన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు నిరుపేద కుటుంబాలలోసైతం ఐ.టి రంగంలోస్తిరపడ్డారని ఎన్నో కుటుంబాలు ఆర్దికంగ బలోపేతమైనాయని అన్నారు.రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడ్ని,ఉదయగిరి శాసనసభ్యుడిగ బొల్లినేని రామారావుని అత్యదిక మెజారిటీతో గెలిపించుకోవలసిన భాద్యత ప్రతి కార్యకర్తపై వుందన్నారు.ఈకార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య,ప్రధానకార్యదర్శి శ్రీకాంత్‌యాదవ్,తెలుగుయువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మీనారాయణ,ఎస్.సి సెల్ అధ్యక్షుడు తాతపూటి లాబాన్,బి.సి నెల్ అధ్యక్షుడు మానం కొండల్‌రావు,నేతలు పోకా మహేష్,నందిపాటి ఆరోన్,వెంగయ్య,వెంగల్‌రావు,వెంకటనారాయణ,వెంకటరత్నం,మాధవ్,తదితర నేతలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**వరికుంటపాడు,ఏప్రేల్20,ప్రభాతవార్త:** మన ఫౌండేషన్ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని టి.డి.పి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్‌రావు గురువారం ప్రారంభించారు.ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు మనఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి తన దాతృత్వంతో నియోజక వర్గంలో వేసవికాలందృష్ట్యా చలివేంద్రాన్ని వేర్పాటుచేయడం అభినందనీ యమన్నారు.ఈకార్యక్రమంలో మాజీమండల కన్వీనర్ చంద్ర వెంకయ్య,మాజీ సొసైటి అధ్యక్షుడు రవీంద్రబాబు,ప్రధానకార్యదర్శి శ్రీకాంత్‌యాదవ్,తెలుగుయువత అద్యక్షుడు ముజ్జే లక్ష్మీనారాయణ,ఎస్.సి సెల్ అధ్యక్షుడు లాబాన్,మాజీ ఎం.పి.టి.సి సభ్యులు నందిపాటి ఆరోన్,వెంగయ్య,బి.సి సెల్ అధ్యక్షుడు మానం కొండల్‌రావు,టి.డి.పి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## చాగల్లులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం



**ఉలవపాడు,ఏప్రిల్20,ప్రభాతవార్త:** కందుకూరు శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి సూచనల మే రకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంచాగొల్లు సచివాల యం పరిధిలో సర్పంచ్ లేళ్లపల్లి లతా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగాప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో గృహసారధులు, వాలం టీర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**ఉదయగిరి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు 73 వ జన్మదిన వేడుకలలో భాగంగా 73 కిలోల భారీ కేకును ఉదయగిరి మండల కన్వీనర్ బయ్యన్న ఆద్వర్యంలో వేడుకలు జరిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచలబాబుయాదవ్ మాట్లాడుతు ఇలాంటి పుట్టిన రోజులు నారాచంద్రబాబునాయుడు ఎన్నో జరుపుకోవాలని సంపూర్ణమైన ఆరోగ్యం ఆయనకు కలగాలని కోరారు.రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అదికారంలోకితీసుకొని వచ్చి నారాచంద్రబాబునాయుడ్ని ముఖ్యమం త్రిని చేసుకోవడమే ఈ రాష్ట్రానికి మనం ఇవ్వబోయే పెద్ద గిఫ్ట్ అని ఆయన పేర్కున్నారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్‌యాదవ్,శ్రీకుర్తి రవీంద్రబాబు,నల్లిపోగు నరసింహులు,మహభాషా, ఓబుల్‌రెడ్డి,ప్రభాకర్‌రాజు,కృష్ణారెడ్డి, జాషువా, సందానీ, అభీద్, తిరుపతి,జల్సా,శివకృష్ణ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగ మాజీ సి.ఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



**మనుబోలు,ఏప్రేల్20,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన మనుబోలులో గురువారం ఉదయం తెలుగుదేశంపార్టి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగ నిర్వహించారు. మనుబోలు వీరభద్రస్వామి దేవాలయంలో ఈసందర్భంగ టి.డి.పి నేతలు చంద్రబాబునాయుడు ఆయురారోగ్యంగ వుండాలని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం బారీకేక్‌ను కట్‌చేశారు.ఈసందర్భంగ పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి మాట్లాడుతు చంద్రబాబునాయుడు 73వ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగ వుందన్నారు.2024మే నెలకల్లా తెలుగుదేశంపార్టీ అధికారంలోకివచ్చి చంద్రబాబునాయుడు సి.ఎం అవుతారని జోష్యంచెప్పారు.అలాగే తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యదర్శి పొన్నూరు రామకృష్ణయ్య,మడమనూరు టి.డి.పి నాయకుడు నూనె లక్ష్మయ్య మాట్లాడారు.ఈకార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు టి.డి.పి కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి,నాయకులు వర్దినేని మస్తాన ‘నాయుడు,కరియావుల మధునాయుడు,శివుడు రాజాగౌడ్,రావుల అంకయ్య,సాని వెంకటరమణయ్య,చల్లగిరి ప్రసాద్,చల్లగిరి చిట్టిబాబు,పిడూరు సురేష్,కడివేటి శశిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడులో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**ఉలవపాడు,ఏప్రిల్20,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం మండల పార్టీ అధ్యక్షుడు రాచగల సుబ్బారావు ఆధ్వర్యంలో మాజీముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజేపిలో చేరిన 10 కుటుంబాల ఓటర్లు



**ఉలవపాడు,ఏప్రిల్20,ప్రభాతవార్త:** కందుకూరు నియోజకవర్గ పరిధిలోని ఉలవపాడు మండలం సుబ్బరాయుని సత్రం గ్రామానికి చెందిన 10కుటుంబాల ఓటర్లు బిజెపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు,కందుకూరు బిజెపి ఇంచార్జి ఉన్నం నళినీదేవి సమక్షంలో గురువారం బిజెపిలో చేరారు.చాగొల్లు-చాకిచర్ల మార్గంలో సుబ్బరాయుడుసత్రం గ్రామ సమీపంలో నిర్మించతలపెట్టిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ విషయంలో సుబ్బరాయుడు సత్రం గ్రామ ప్రజలకు మద్దతుగా నళినీదేవిపలు కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్‌ను కలిసి గ్రామస్తుల తరుపున,పార్టీ తరుపున విజ్ఞాపన పత్రం అందజేశారు.అదే విధంగా విజయవాడ రైల్వే డిఆర్ఎంను కలిసి ప్రజలు మనోభావాలకు అనుగుణంగా బ్రిడ్జి నిర్మాణం జరుగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్య పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న నళినీదేవి సికింద్రాబాద్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ అమిత్ గోయల్‌ను సైతం కలిసి అండర్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో గ్రామస్తులకు మేలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.అండర్ బ్రిడ్జి విషయంలో సుబ్బరాయుడుసత్రం గ్రామప్రజల మనోభీష్టానికి వ్యతిరేకంగా పనులు చేపట్టినట్లయితే తుఫానులు,వరదల సమయంలో ప్రాణనష్టం,ఆస్తినష్టం వాటిల్లే ప్రమాదం అధికంగా ఉందని ఆమె వివరించారు.ఆమె దక్షత పట్ల ఉన్న నమ్మకంతో సుబ్బరాయుడు సత్రం గ్రామానికి చెందిన టిడిపి,వైసీపీ అభిమానులు 10కుటుంబాలకు చెందిన ఎటర్లు లాంచనంగా బిజెపిలో చేరారువారికి స్థానిక ఆంజనేయస్వామి విగ్రహం వద్ద కండువాలు కప్పి నళీనీదేవి పార్టీలోకి సాదరంగా ఆహ్వా నించారు.ఈ కార్యక్రమంలో బిజెపిరాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యులు,బోర్డ్ ఆఫ్ ట్రేడ్ మెంబర్ కందుకూరి సత్యనారాయణ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు యలమందయ్య,ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు పాలూరి వెంకట్రావు,బిజెపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డిలతో పాటు సుబ్బరాయుడు సత్రం గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



**వింజమూరు,ఏప్రిల్20ప్రభాతవార్త:** వింజమూరు పాత బస్టాండు సెంటర్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండు సెంటర్‌లోని టిడిపి దిమ్మె వద్ద మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ప్రజలకు కేక్‌ను పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకత్వానికి నిలువెత్తురూపం , రాజకీయ రణరంగంలో రారాజు, జీవితమంతా ఒక లక్ష్యం కోసం , విలువల కోసం , నీతి నియమాల కోసం , తెలుగు ప్రజల ఆత్మవిశ్వాసం కోసం, భావితరాల భవిష్యత్‌కోసం పనిచేసిన స్ఫూర్తిదాయకమైన మహోన్నతమైన వ్యక్తి చంద్రబాబు నాయుడని కొనియాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అరాచకపాలన పోవాలంటే 2024 ఎన్నికల్లో టిడిపిని అఖండ మెజార్టీతో ప్రజలు గెలిపించాలన్నారు. తెలుగు ప్రజల సమగ్ర అభివృద్ధికోసం, భావితరాల భవిష్యత్ కోసం ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు .ఈకార్యక్రమంలో సీనియర్ నాయకుడు చల్లా శ్రీనివాసులు యాదవ్, టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మాజీ కన్వీనర్ యన్నం రామచంద్రారెడ్డి, గూడా నరసారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మంచాల శ్రీనివాసులునాయుడు, నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు, చావా మహేంద్ర, గూడూరు రామచంద్రారెడ్డి, పాములపాటి మాల్యాద్రి, గోను మహేష్, మునగంటి తిరుపతాచారి, పెద్దేటి చెన్నయ్య, కండే రమణయ్య , బాసం ఎరుకలనాయుడు, షేక్ మహబూబ్‌బాషా, గంగపట్ల వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తపడాలి



**వింజమూరు,ఏప్రిల్20ప్రభాతవార్త:** వేసవిలో అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కావలి ఆర్‌టిఒ కరుణాకర్ పేర్కొన్నారు. వింజమూరులో గురువారం అగ్నిమాపక కేంద్ర ఇన్‌చార్జ్ అధికారి జయరామయ్య ఆధ్వర్యంలో జరిగిన అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన కేంద్రంలోని పరికరాలను పరిశీలించి ఏ పరకరాలను ఏ ప్రమాదానికి ఉపయోగిస్తారో ఫైర్ అధికారి జయరామయ్య తెలిపారు. వేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నాయని అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రమాదం ఉన్నందున ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్‌వలన ప్రమాదాలు సంభవిస్తాయని కావున ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ అగ్నిప్రమాదాల బారినపడకుండా ఉండాలన్నారు. ప్రమాదాలు జరిగితే 101 కి, 08629 249101కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్‌జిఎస్‌పై సమీక్షా సమావేశం



**సీతారామపురం ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలో గురువారం ఎన్ ఆర్‌జిఎస్ కార్యాలయం నందు ఉపాధీహామి పదకం సిబ్బంది మరియు క్షే త్ర సహాయ కులకు ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ సమీక్ష నిర్వహించారు. మండలంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి వంద రోజులు ఉపాధీ కల్పించే విధంగా అంచనాలు రూపొందించాలని ఆయ న తెలియజేశారు. ప్రతి రోజు మండలంలో 3 వేల 5 వందల మందిని పనిచేయించే విధంగా క్షేత్రస్థాయి సిబ్బంది ఉపాధీహామి మేట్లతో మరియు ఉపాధీ కూలీలతో అవగాహన సమావేశాలు నిర్వహించి ఎక్కువ మంది పనులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కోరారు. ప్రభుత్వం 257 రూపాయాల నుండి 272 రూపాయలకు రోజు వారి వేతనాన్ని పెంచినందున ఉపాదీ కూలీలు ఈ విషయాన్ని గమనించి ఎక్కువ వేతనం పొందే విధంగా వారికి అవగాహన కల్పించాలని సూచించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయం 6 గంటలకే పని ప్రారంభించి 11 గంటలలోపు పనులు పూర్తి చేసుకోవాలని వారు తెలిపారు. ఉపాధీ కూలీలు పనులు చేసేలాగా టెన్నికల్ అసిస్టెంట్స్,పీల్ట్ అసిసెంట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

## చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి సాధ్యం



**చేజర్ల,ఏప్రిల్20ప్రభాతవార్త:** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు వేలూరు కేశవచౌదరి పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలను నాగులవెలటూరులో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయినప్పటి నుండి అభివృద్ధికోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అభివృద్ధి పథంలో నడిపించేందుకు చంద్రబాబు నాయుడు చేసిన కృషి మరువలేనిదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా భారీ కేక్‌ను కట్‌చేశారు. బాణాసంచా మోతలు, టిడిపి కార్యకర్తల నినిదాల హోరులో జన్మదిన వేడుకలు జరిగాయి. కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రావి లక్ష్మీనరసారెడ్డి, బిసి సెల్ నాయకులు చీర్ల వెంకటేశ్వర్లు,నాయకులు ఎన్.శివ, ఎం.సుధీర్, రామానాయుడు, రమేష్, కొమ్మి వెంకటేశ్వర్లు, సురేష్‌నాయుడు, అంజయ్య, నాగులవెలటూరు సర్పంచ్ ఎస్.కె.మస్తాన్, ఉపసర్పంచ్ వెంకటకృష్ణయ్య, ఉన్నతపాఠశాల పారెంట్స్ కమిటీ చైర్మెన్ నూతేటి విష్ణువర్ధన్, తిరుపతినాయుడు, బెల్లం వెంకటరత్నం, పెమ్మసాని నరసయ్య, వెంకటేశ్వర్లు , దౌపాటి సుందరయ్య, కూచి నరసయ్య, బొర్రా చంద్రమౌళి, పోలయ్య, పెంచలయ్య, రత్నం, చావా ఇందుశేఖర్‌నాయుడు, రమేష్ , నోటి వెంకటరమణారెడ్డి, వేలూరు కళ్యాణ్, కొర్రకూటి వెంకటకృష్ణయ్య, కూచి పెరుమాళ్ళయ్య, గడుపూటి సుమన్, పలు గ్రామాల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు జన్మదినం తెలుగుప్రజానీకానికి పర్వదినం




**జలదంకి,ఏప్రేల్20,ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ జాతాయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు జన్మదినం తెలుగు ప్రజలకు ఒక పర్వదినం లాంటిదని జలదంకి మండల టి.డి.పి అధ్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.గురువారం జలదంకి బస్టాండ్ సెంటర్‌లో మాజి సి.ఎంపుట్టినరోజు వేడుకల్ని ఘనంగ జరుపుకున్నారు.మండల పార్టీ శ్రేణులు బారీగ తరలిరాగ ఈసంబరాలు ఆనందోత్స హాలమద్య నిర్వహించారు.కేక్‌నుకట్‌చేసి పంచిపెట్టారు.ఈసందర్భంగ పులిగుంట మాట్లాడుతు రాష్ట్ర ప్రజలు తమభవిషత్,తమ బిడ్డల జీవితాలబాగుకోసం మళ్ళీ చంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రిగ చేయాలని తహతహలాడుతున్నారని అన్నారు.చంద్రబాబునాయుడు ఏలుబడిలోనే రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోయిందని తెలిపారు.ఆనాడు ముందుచూపుతోఐ.టి రంగానికి బాబుగారు కృషిచేయబట్టే ఈనాడు ప్రతి గ్రామంలోని బిడ్డలు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌లగ ఉద్యోగాలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ఏప్రాంతానికి వెళ్ళినా ప్రజలనుంచి విశేషస్పందన లభిస్తుందన్నారు.ప్రస్తుత వై.సి.పి పాలనలో మోసపోవడంతోపాటు నష్టపోయామనే ఆవేదన అన్ని వర్గాల ప్రజలలో కనిపిస్తుందని అన్నారు.అనంతరం మన ఫౌండేషన్ ఆద్వర్యంలో ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని పార్టీ నాయకులు రిబ్బన్‌కట్‌చేసిప్రారంభించారు.ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి వేసవితీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుకు చర్యలుతీసుకున్నారని ఇది ఎంతో మంచి కార్యక్రమమని ఉదయగిరి నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు అన్నారు.అందరికి మొదటిరోజు మజ్జిగను అందజేశారు.చలివేంద్రాన్ని పకడ్బందీ పర్యవేక్షణలో వేసవి పూర్తయ్యేవరకు కొనసాగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు వంటేరు జయచంద్రారెడ్డి,పచ్చాపెంచలనాయుడు,మాదిరెడ్డి సుబ్బారెడ్డి,కంచర్ల వినోద్‌నాయుడు, గుర్రం ప్రవీణ్,కొర్రపాటి.రామారావు,ఉన్నం రవి,ఎస్.సి సెల్ మండల అధ్యక్షుడు ఏగూరి రఘు,మదన్, కొత్తపాళెం వెంకటేశ్వరరెడ్డి,హరిబాబునాయడుడు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో సాయినాధునికి విశేషపూజలు



**కలువాయి ఏప్రిల్ 20 ప్రబాతవార్త:** మండలకేంద్రమైన కలువాయిలోని శ్రీషిర్డిసాయిబాబా మందిరం నందు గురువారం భక్తులుభక్తి శ్రద్దలతో సాయినాధునికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికిపంచామృతాభిషేకం,అష్టోత్తర సహస్రనామపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి గురువారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ లో భాగంగా మధ్యహ్నం పెద్దఎత్తున అన్న ప్రసాద వితరణని ర్వహించారు.సాయింత్రం స్వామి వారికి భజన కార్యక్రమాల అనంతరం పల్లకీసేవ నిర్వహించారు. ఈ కార యక్రమానికి ఉభయకర్తలుగా సిద్దూగారి శశిదర్, అన్నపూర్ణ,ఆమార్తి కృష్ణా,హర్షిత కృష్ణా, కుటుంబ సభ్యులు వ్యవహారించారు.

## జీవనజ్యోతి, సురక్ష భీమాపై అవగాహనా సదస్సు



**అనంతసాగరం, ఏప్రిల్20ప్రభాతవార్త:** మండలంలోని బొమ్మవరం అగ్రహారం సచివాలయంలో గురువారం చిలకలమర్రి గ్రామీణ బ్యాంక్ ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష భీమా పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈపథకాలు ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈకార్యక్రమంలో మండల సచివాలయాల కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, , పంచాయతీ సెక్రటరీ తిరుపతయ్య, బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ తదితరులుపాల్గొన్నారు.

## భవితా కేంద్రంలో చిన్నారులకు రంజాన్ స్వీట్లు




**బుచ్చి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** రంజాన్ పండుగ సందర్బంగా బుచ్చిరెడ్డిపాలెంలోని భవిత వికలాంగుల పాఠశాల నందు చదువు తున్న పిల్లలకు సహారా ఎడు యకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి ఆద్వర్యంలో సేమియాలు బిస్కెట్లు, అరటి పండ్లు ,జావ ౹పండ్లు,మిక్చర్ పంపీణి చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఇఒ దిలీప్‌కు మార్, జిల్లా రిసోర్స్‌గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్ వ్యవహారించారు.ఈ సందర్బంగా ఎంఇఒ దిలీప్‌కుమార్ మాట్లాడుతు సహారా ఎడు యకేషనల్ సొసైటీ సేవలు అభినందనీయని వ్యవస్థాపకులు యజ్దా నిభాషాని అభినందించారు. అనంతరం యజ్దానిభాషా మాట్లాడుతు రంజాన్ మాసం సందర్బంగా నాసొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని పిల్లలకు చేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## తహసిల్దారుని సత్కరించిన దళితనేతలు



**బుచ్చి ఏప్రిల్ 20 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంకి నూతనంగా వచ్చిన తహసిల్దారు సుధీర్‌కుమార్‌ని దళిత నేతలు సన్మానించారు. దళితనేత భీమతాటి వెంకటరమణయ్య, వైసిపి నగర్ ఎస్‌సిసెల్ అద్యక్షులు బట్టా విల్సన్ తహసిల్దారుకి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## బోగోలులో చంద్రబాబునాయుడు జన్మదినోత్సవ వేడుకలు




**బిట్రగుంట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో గురువారం మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ రాష్ట్రం సుభిక్షంగా వుండాలంటే అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రావాలని వారు ఆకాంక్షించారు. మండల పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, కోడూరు వెంకటేశ్వరరెడ్డి, ఎర్రం వెంకటేశ్వరరెడ్డి, కాంద్ర రఘురామనాయుడు, హరిబాబు, పుట్టా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**పాతబిట్రగుంటలో...** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకల్ని పాతబిట్రగుంటలో ఘనంగా నిర్వహించారు. కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం టిడిపి నేత రావి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి 350 మంది నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు.

## బుచ్చిలో ఆరుబయట కార్లు పెట్టారా!

### అద్దాలు పగలిపోతాయి జాగ్రత్త



**బుచ్చి ఏప్రిల్ 20 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో ఆరు బయట పెట్టి వున్న కారు అద్దాలు ఉదయాన్నే లేచి చూస్తే పగలిపోయి వున్నాయి. విషయం అర్ధం కాని ఓనర్ ఏమి చెయ్యాలో అర్ధంకాక లబోదిబో మన్నాడు. రిచ్‌గోల్డ్ షాపింగ్ మాల్ అదినేత కనిగెల్ల్పుల సురేష్‌బాబా షిఫ్ట్ కారు రా త్రిళ్ళు బయటపెట్టి పడుకుంటారు. ఎప్పుడు జరగని విధంగా గురువారం రాత్రి కారు బయట పెట్టి పడుకోగా ఉదయాన్నే లేచి చూస్తే వెనుక వైపు కారు అద్దం పగల గొట్టి ఉంది. విషయం తెలిసి ఆరుబయట కార్లు బయటపెట్టి పడుకునే యజమానులు హడలిపోతున్నారు. బుచ్చి పోలీసులు దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు కారు యజమానులు కోరుతున్నారు.

## ముస్లిం స్మశాన వాటికలో శుభ్రత కార్యక్రమం

**బిట్రగుంట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని ఇబ్రహీంపేట ముస్లిం స్మశాన వాటికలో, ఈద్గా మైదానంలో వైసిపి మైనార్టీ నాయకుడు సమీవుల్లా ఆధ్వర్యంలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్-మాభవిష్యత్తు నువ్వే జగన్



**బుచ్చి ఏప్రిల్ 20 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం 16 వవార్డులో కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ ఆద్వర్యంలో మానమ్మకం నువ్వే జగన్- మాభవిష్యత్తు నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశానుసారంగా ఈకార ్యక్రమాన్ని నిర్వహిసు_్తన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు విశేషంగా ఆదరి స్తున్నారని అన్నారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కాంక్షిస్తున్నారని చెప్పారు . ఈ సందర్భంగా ప్రజల అనుమతితో వారి ఇంటికి స్టికర్లు, వాలి సెల్‌ఫోన్‌కి స్టికర్లు వేయడం జరిగిందని చెప్పారు. ఈకార్యక్రమంలో వైసిపి గృహసారదులు, వైసిపి సచివాలయ కన్వీనర్లు కార్యకర్తలు చాం ద్‌భాషా, మున్నా, బచ్చా, వాలింటర్స్ పాల్గోన్నారు.

## బోగోలు సాయి మందిరంలో ప్రత్యేక పూజలు



**బిట్రగుంట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** బోగోలు రాజ వీధిలోని స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీసాయి బాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వ హించారు. దీనికి ఉభయ కర్తలుగా బాషా దంపతులు వ్యవహరించగా బజారు సెంటర్‌లోని మజ్జిగ చలివేంద్రానికి దాతగా మాజీ సర్పంచ్ టి. పెంచలయ్య దంపతులు వ్యవహరించారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన




**బిట్రగుంట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ప్రత్యేక క్యాంప్‌లో భాగంగా కొండబిట్రగుంట గిరిజన కాలనీలో గురువారం సీజనల్ వ్యాధులు, కరోనా, కొత్త వేరియంట్లపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్తలు ఎ.కిరణ్‌కుమార్, వై.కిరణ్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకులు

**వెంకటాచలం ఏప్రిల్ 20 ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకులు వెంకటాచలంలోని టిడిపి పార్టీ కార్యలయంలో గురువారం మండల పార్టీ అద్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, తిరుపతి పార్లమెంట్ రైతు విభాగ అద్యక్షులు రావూరి రాదాకృష్టనాయుడు, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు మావిల్లపల్లి శ్రీనివాసులు నాయుడు, ఆద్వర్యంలో టిడిపి కార్యలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజా యాదవ్ మాట్లడుతూ రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి కాపాడ గలిగిన వ్యక్తి చంద్రబాబు నాయడుకే సాధ్యమౌతుందన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో గ్రామ స్థాయి నుంచి నాయకులు కష్టపడి చేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రములో చల్లా నాగార్జున్‌రెడ్డి వల్లూరు రమేష్, మెదరమెట్ల కోదండయ్యనాయడు, ఉప్పలపాటి ధనుంజయ్య నాయడు, కందిమల్ల సతీష్, మండలమణి, బత్తలరాఘురామయ్య, సండిరమణయ్య, తురకారాంప్రసాద్, సుదాకర్, పాల్గోన్నారు.

## రానున్నది వైసీపీ పాలనే

**కోవూరు, ఏప్రిల్ 20ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయుడు అయ్యారని, మరలా ఆయనే ముఖ్యమంత్రిగా పీఠం ఎక్కడం ఖాయమని వైసీపీ నాయకుడు మారంరెడ్డి వంశీధర్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ జమ్మిపాలెం గ్రామంలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మరని కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని , ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఇప్పటికే ప్రజలు నిర్ణయించారన్నారు. అనంతరం ఆ ప్రాంతంలో ఇంటింటికి తిరిగి ఇంటి యాజమానుల అంగీకారంతో స్టిక్కర్లు అంటించే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పార్టీ పంపిన బుక్‌లెక్‌ను పూర్తిచేశారు. ఈ కార్యక్రమంలో వి. శ్రీనివాసులురెడ్డి, పి. సుధీర్‌రెడ్డి, పి.విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, వలంటీర్లు ఉమా, సరిత, రాధ, నందు, ఉన్నారు.

## గుప్తాపార్కు సెంటర్లో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

**నెల్లూరు ఏప్రిల్ 20, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు నగరంలోని గుప్తాపార్కు సెంటర్లో 47వ డివిజను ఇన్‌చార్జ్ డాక్టర్ గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో 74వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం. సుబ్బారావు పాల్గొన్నారు. సుబ్బారావు కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడుని అధికారంలో కూర్చోపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి సమాజానికి ఏమి కావాలో ఒక తరం ముందుగానే ఆలోచించి ఆచరణలో పెట్టగల సమర్థుడు చంద్రబాబునాయుడని కొనియాడారు. తెలుగువారికి దిశ నిర్దేశం చేయగల ఏకైక నాయకుడు చంద్రబాబునాయుడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుజాతరావు, పద్మజ, నక్షత్ర, జయంత్, వజ్రావతమ్మ, సరోజనమ్మ, మహంకాళి. వెంకటరమణయ్య, కంచి. మల్లిఖార్జునరెడ్డి, కే.రాజ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబునాయుడి జన్మదిన వేడుకలు




**సైదాపురం ఏప్రిల్ 20 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సైదాపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యలయంలో మండల పార్టీ అద్యక్షులు కట్టా మోహన్ కృష్ణారెడ్డి ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు 73 వ జన్మదిన వేడుకలు గురువారం పార్టీ కార్యకర్తలు ,నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పార్టీ కార్యాలయంలో నారాయణ హాస్పటల్ వారు ఉచిత సలహా వైద్యశిబిరం నిర్వహించారు. ఈకార్య క్రమంలో నాయకులు రమణయ్యానాయు డు, సుబ్రమ ణ్యం రాజు, కెపి రాజు, సురేంద్ర, కృష్ణమనాయుడు, మస్తాన్ నాయుడు, రమేష్ బాబు, రామకృష్ణారెడ్డి, కోటయ్యానాయుడు తదితరులు పాల్గోన్నారు.

## మద్యహ్నా బోజనం పరిశీలిన



**సైదాపురం ఏప్రిల్ 20 ప్రభాతవార్త** మండల పరిధిలోని చాగణం ,మర్లపూడి ,హైస్కూల్ నందు మద్య హ్నా బోజనం పధకాన్నిఎంపిడిఒ ఎం వెంకటేశ్వర్లు, ఎంఇఒ దయాకర్‌రావు, గురువారం పరిశీలించారు .అనంతరం ఆ గ్రామాలలో నాడు -నేడు పథకం ద్వారా నేర్మిస్తున్న అదనపు గదులను ,మరమ్మత్తులను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు మద్యహ్నా బోజనం విషయంలో అవకతవకలుజరిగితే సహించేది లేదని అన్నారు. అలాగే నాడు-నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో వారి వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

## చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించిన 'మాలేపాటి'



**కావలి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. కావలి టిడిపి పార్టీ కార్యాలయంలో భారీ కేక్‌ను కట్ చేశారు. పట్టణ, రూరల్ టిడిపి నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు జన్మదిన వేడుకలో హోరెత్తించాయి. కార్యాలయం పక్కనే వున్న షిర్డీ సాయిబాబా ఆలయంలో టిడిపి నేతలతో మాలేపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధుని పూజ చేశారు. భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. నారా చంద్రబాబునాయుడు జిందాబాద్ అన్న కేరింతలతో ఆ ప్రాంతాలు మారుమోగాయి. ఒక్కసారిగా పెద్దఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో వున్న నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికలలో ఈసారి మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు గద్దెనెక్కాలని, ఆయన నిండునూరేళ్లు సుఖసంతోషాలతో అష్టఐశ్వర్యాలతో వుండాలని షిర్డీ సాయిబాబానువేడుకున్నారు. ఈ కార్యక్రమాలలో కావలి మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, మాజీ ఎజిపి, సీనియర్ న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు, టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, కటకంరాము, ద్రోణాదుల వాసంతి, ఉప్పుటూరి బాలగురుస్వామి, తదితర కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చిపాల్గొన్నారు. ఈ కార్యక్రమాల అనంతరం వందలాది మంది టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అనారోగ్య బాధితుడికి 5 వేలు నగదు, నిత్యావసర వస్తువులు



**కావలి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** కావలి పట్టణ ఇందిరానగర్‌లో నివసిస్తున్న అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమైన వృద్దుడు ఇంగిలాల ప్రాంచెజ్‌కు సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గురువారం 5 వేల రూపాయల నగదు, నిత్యావసర వస్తువులు, బియ్యం, కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్వో బాలకోటయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎల్ఇఆర్ లీలావతి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, కె.మానస, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిల దాతృత్వంతో అందజేశారు. నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు, మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు, హూమన్‌రైట్స్ నేత దాసరి బాలకృష్ణ, వార్డు వాలంటీర్ కాగొల్లు రామదుర్గ, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపకులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొని దాతల్ని అభినందించారు.

## చంద్రబాబుతోనే ఆంధ్రరాష్ట్రఅభివృద్ధి



**ముత్తుకూరు, ఏప్రిల్20, ప్రభాతవార్త** ఆ ంధ్రరాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడుని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని అంజనేయస్వామి గుడి బయట ఆవరణంలో చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆ ఇబ్బందలు పడకుండా ఉండాలంటే మళ్లీముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడిని గెలిపించుకోవాల్సిన అవసరం ఆంధ్రరాష్ట్రానికి ఎంతగా ఉందని ఆయన అన్నారు. నారా లోకేష్ పాదయాత్రకు విశేష స్పందన వస్తుందని తెలిపారు. మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సర్వేపల్లి నియోజకవర్గం అన్ని మండల కేంద్రాల్లో నారా చంద్రబాబునాయుడు జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. అక్కయ్యగారు ఏడుకొండలు, శ్రీనివాసులు, శోభన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## సంగంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**సంగం ఏప్రిల్ 20 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో టిడిజి జాతీయ అద్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేకున్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఆంజనేయస్వామి వారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో బ్రెడ్స్, అరటింపండ్లు, పంపీణి చేశారు. ఈకార్యక్రమంలో సంగం మండలం తెలుగుదేశం పార్టీ అద్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్, మాజి జిల్లా కార్యదర్శి బాణా శ్రీనివాసులురెడ్డి, జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శి జడపల్లి దయాకర్‌గౌడ్, ఆత్మకూరు నియోజకవర్గం మహిళా నాయకురాలు కూరపాటి మంజులనాయుడు, సంగం మండల ప్రధానకార్యదర్శి ఎస్‌కె బాబు, క్లష్టర్ ఇంచార్జి మెట్టు విజయకృష్ణారెడ్డి, ఎస్‌సి సెల్‌నాయకులు ఉక్కాల శ్రీనివాసులు, కల్లూరి కృష్ణా, ఖాదర్‌బాషా, గడ్డం హాజరత్‌రెడ్డి, మారెళ్ల శ్రీనివాసులు, ఎస్‌కె రసూల్, శ్రీనివాస్‌చౌదరి, జాజుల కృష్ణయ్య, మర్రిపాడు మదు, కాకు వెంకటేశ్వర్లుయాదవ్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గోన్నారు.

## ఎంపీని కలిసిన ఉపాధి కల్పన అధికారి ఏ.సురేష్‌కుమార్



**నెల్లూరు అర్బన్, ఏప్రిల్20, ప్రభాతవార్త** ఈ రోజు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని ఉపాధి కల్పనా అధికారి ఏ.సురేష్‌కుమార్ కలవడం జరిగింది. నెల్లూరునేషన్ కెరీర్, సర్వీస్ పోర్టల్ ద్వారా నిరుద్యోగ యువతి యువకులకు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉపాధి కార్యాలయంలో చెప్పడం జరిగింది. ముఖ్యంగా యువతీ యువకులుకు నైపుణ్యం ద్వారా అర్హత కలిగినజాబ్ మేళా ప్లేస్మెంట్ వివిధ రకాల కంపెనీల్లో వాళ్ల ప్లేస్మెంట్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా27లక్షల డబ్బులు వస్తే ఐటి ల్యాబ్ డెవలప్మెంట్ 12లక్షలు మైనర్ సివిల్ వర్క్స్‌కి 15లక్షలు కంప్యూటర్స్ ఆడియో సిస్టం మోడల కెరియర్ సెంటర్‌కి కావాల్సిన అన్ని కూడా ఆ ఫ్రెండ్స్‌లో తెచ్చామని వివరించారు. అనంతరం ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని ఉపాధి కల్పన కార్యాలయానికి ఆహ్వానించడం జరిగింది. అదనంగా మైనార్టీ ద్వారా డ్రోన్ కోర్స్ 25మందికి శిక్షణ ఇచ్చినట్టు, వారిని చెన్నై, గుంటూరు విజయవాడ నగరాల్లో ప్లేస్‌మెంట్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పన అధికారితో పాటు తదితర అధికారులు పాల్గొన్నారు.

## చంద్రన్న రంజాన్‌తోఫా పంపిణీ



**నెల్లూరు ఏప్రిల్ 20, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా. చంద్రబాబునాయుడు పుట్టిన రోజు సందర్భంగా నగరంలోని 7వ డివిజను శెట్టిగుంటరోడ్డులో టీడీపీ నాయకుడు రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో చంద్రన్న రంజాన్‌తోఫా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిధులుగా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం. వెంటకరమణారెడ్డి, రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం. సుబ్బారావులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవీంద్రనాయుడు తన సొంత నిధులను వెచ్చించి సుమారు 250మందికి రంజాన్‌తోఫాను అందించడం హర్షించదగ్గవిషయమన్నారు. స్వచ్ఛమైన రాజకీయాలకు మారుపేరు చంద్రబాబునాయుడని కొనియాడారు. పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేదలు పస్తులు ఉండ కూడదనే ఆలోచనతో తన శక్తికి మించి రవీంద్రనాయుడు రూ.500విలువగల నిత్యావసర సరుకులను అం దించడం సంతోషిందగ్గవిషయమన్నారు. ఈ సందర్భంగా రవీంద్రనాయుడుని ధర్మవరం, ఆనంలు శాలు వాతో సత్కరించారు. నాయకులు డాక్టర్ గణేష్‌కుమార్, ఐటీడీపీ రసూల్, వెంకటసతీష్, వేణుగోపాల్, శ్రీను, రాఘవేంద్ర, నవీన్, నరేష్, కేసీ.భాస్కర్, కే.రాజ, వి.చంద్ర, కె.సుధా తదితరులు పాల్గొన్నారు.

## గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**నెల్లూరు ఏప్రిల్ 20, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో టీడీపీ నాయకుడు కోటంరెడ్డి. గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా. చంద్రబాబునాయుడు 73వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నోవా బ్లడ్ బ్యాంక్, ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 405 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం. వెంకటరమణారెడ్డి పాల్గొని మెగా రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి. పట్టాభిరామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే సొసైటీ ధ్యేయం



**కోవూరు, ఏప్రిల్ 20ప్రభాతవార్త :** రైతా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పడుగుపాడు సొసైటీ జిల్లాలోని సొసైటీలకు ఆదర్శంగా నిలుస్తూ రైతులకు విరివిగా రుణాలు అందజేస్తుందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీలో గురువారం 24 లక్షలతో నిర్మించిన గోదామును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు సొసైటీ పరిధిలోని రైతులకు అన్ని రుణాలు కలిని ఇప్పటివరకు 15.98 కోట్లు అందించిందన్నారు. రైతులు కూడా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు ఇనమడుగులో 58 లక్షలతో వెయ్యి మెట్రిక్ టన్నుల గోదాము, 66.5 లక్షల వ్యయంతో 1100 మెట్రిక్ టన్నుల గోదాములు సిద్ధంగా ఉన్నాయన్నారు. అదేవిధంగా సొసైటీలో ఏర్పాటు చేసిన బ్యాంక్ ద్వారా ఇప్పటికే రైతులకు విరివిగా బంగారు నగలపై రుణాలు అందించడం జరిగిందన్నారు. పడుగుపాడు సొసైటీ రైతుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తూ జిల్లాలోని సొసైటీలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ సొసైటీలో ఏర్పాటు చేసిన లాకర్ సౌకర్యాన్ని కూడా రైతులు ఉపయోగించుకోవాలన్నారు. త్వరలో సొసైటీ పరిధిలో ఇనమడుగు గ్రామంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సొసైటీ ఆధ్వర్యంలో రైతుకు రుణం కింద ట్రాక్టర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీవో సుధాభారతి, ఏజీఎం మధు, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, ఆప్కాఫ్ చైర్మన్ కె. అనిల్‌బాబు, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, బ్యాంక్ మేనేజర్ సుధాకర్, సీఎస్‌డీటీ కృష్ణప్రసాద్, సొసైటీ డైరెక్టర్లు జనార్ధన్, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## అలుపెరగని పోరాట యోధుడు చంద్రబాబు



**కోవూరు, ఏప్రిల్ 20ప్రభాతవార్త :** రాజకీయంగా నష్టపోయినా పర్లేదు కానీ రాష్ట్రం మాత్రం నష్టపోకూడదనే ఆలోచనతో ముందు చూపుతో నిర్ణయాలు తీసుకుని వాటిని అమలు పరిచిన పాలనాదక్షుడు చంద్రబాబు నాయుడే అని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల సమస్యల కోసం పనిచేసిన పోరాటయోధుడు చంద్రబాబే అన్నారు. ఎప్పుడు ఎనినకలు జరిగినా చంద్ర బాబును ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసులు, గోపాల్, శివకుమార్, రవి, సుధీర్, మల్లికార్జున, వేణు, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## చంద్రబాబు నాయుడు మానసిక రోగి



**కోవూరు, ఏప్రిల్ 20ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి రాష్ట్రంతో కలిపి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు మానసిక రోగియే కాకుండా ఎయిడ్స్ వ్యాధి కూడా సోకిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి దుయ్యబట్టారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరుకాలనీ, తదితర ప్రాంతాల్లో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గిద్దలూరులో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని సభ్యసమాజం తలదించుకునేలా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్‌మోహన్‌రెడ్డి అని మాట్లాడడం చంద్రబాబు అవివేకం అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రిపైన ఇటువంటి అసభ్యపదజాలం ఉపయోగిస్తే ప్రజలే ఆయనను తరిమికొట్టే రోజు దగ్గరలో ఉందన్నారు. 73 సంవత్సరాల వయస్సులో చంద్రబాబు పని అయిపోయిందని, ఆయన వెళ్లి హైదరాబాద్‌లో మనవడితో ఆడుకోవాలని హితవు చెప్పారు. రెండు ఎకరాల ఆసామి చంద్రబాబు ప్రస్తుతం వేలకోట్లకు అధిపతి ఎలా అయ్యాడని ప్రశ్నించారు. కేవలం అంతరించి పోతున్న పార్టీ ఉనికిని కాపాడుకునేందుకంఏ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై బురద జల్లుతున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శప్రాయుడయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి,,ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి , మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడీనపటీసీ సభ్యురాలు శ్రీలత , ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల కన్వీనర్ ఎన్. సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు విజయలక్ష్మి, లక్ష్మీకుమారి, నేతలు చిరంజీవి, మల్లికార్జున, సచివలయ కన్వీనర్ ప్రసాద్, అంజన్‌రావు, శివకుమార్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఏఈలు పరమేశ్వరలింగం, జగదీష్, వెంకటేశ్వర్లురెడ్డి, ప్రసాద్, ట్రాన్స్‌కో డీఈ సతీష్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


## ఎమ్మెల్యే, వైసిపి నేతలు సిగ్గు లేకుండా గొప్పలు చెప్పుకుంటున్నారు

**కావలి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వైసిపి నేతలు గడపగడప కార్యక్రమంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పుకోవడం సిగ్గుచేటని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ధ్వజమెత్తారు. కావలి టిడిపి కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడారు. గ్రావెల్ అక్రమ దందా, అక్రమ రియల్టర్లు, చీప్‌లిక్కర్ చేసే వారితో ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మా నమ్మకం నీవే జగనన్న అంటూ గడపగడపకు తిరుగుతున్నాడని ఆయన ఎద్దేవ చేశారు. వైకుంఠపురం సుచేతనగర్‌లో తాము ఇటీవల పర్యటించామన్నారు. తాగునీరు కోసం ఆ ప్రాంతం వాసులు తల్లడిల్లిపోతున్నారన్నారు. ఈ అధికార పార్టీ నేతలకు సిగ్గుంటే సుచేతనగర్‌లో యుద్ధప్రాతిపదికన తాగునీటి సమస్యను పరిష్కరించాలని మాలేపాటి సవాల్ విసిరారు. వారం రోజుల పాటు చూస్తా సుచేతనగర్‌లో తాగునీటి సమస్య పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరికలు చేశారు. మేము కూడా ఇంటింటికి తిరుగుతున్నామని ప్రజలు సమస్యల వలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నారన్నారు. అభివృద్ధి చేయకుండా, ప్రజల సమస్యలు పరిష్కరించకుండా గడపగడపకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని గొప్పలు చెప్పుకోవడం దారుణమన్నారు. ఈ ఎమ్మెల్యే చేస్తున్న కార్యక్రమాలన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. పొద్దస్తమానం కావలి కనకపట్నం చేస్తామని ఈ ఎమ్మెల్యే చెప్పడం విడ్డూరంగా వుందన్నారు. ఎక్కడ ఏ పని చేశారో చేతనైతే తెలియజేయాలన్నారు. ప్రస్తుతం కనిపిస్తున్న ప్రతి అభివృద్ధి పనులు తెలుగుదేశం పార్టీ పాలనలోనే జరిగాయన్నారు. ఈ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమైనా వుంటే బహిరంగ చర్చకు రావాలని మాలేపాటి సవాల్ విసిరారు. వచ్చే ఏడాది నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకల్ని ముఖ్యమంత్రి హోదాలో జరుపుతామని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే అది చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో పయనించాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఇప్పటికి 73 ఏళ్ల వయసులో చంద్రబాబు అహర్నిశలు రాష్ట్రాభివృద్ధి కోసం, ప్రజల అభ్యున్నతి కోసం పరితపిస్తూ పాటుపడుతున్నారన్నారు. ఆయన చేస్తున్న కృషిలో తాము 50 శాతం కూడా పనిచేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలు, మరి ముఖ్యంగా కావలి నియోజకవర్గ ప్రజలు టిడిపిని గెలిపించేందుకు సంసిద్ధంగా వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, మాజీ ఎజిపి, సీనియర్ న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు, టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర,గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, కటకం రాము, ద్రోణాదుల వాసంతి, ఉప్పుటూరి బాలగురుస్వామి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లల మాష్టార్‌కి 'పూలే' పురస్కారం



**బుచ్చి ఏప్రిల్ 20 ప్రభాతవార్త** బడుగు,బలహీన ,అట్టడుగు అణగారిన వర్గాల విద్యార్థులలో అక్షర వెలుగులకై నిరంతరం తపిస్తున్న బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీలోని రామ చంద్రా పురం ప్రాధమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు సామాజికవేత్త గండికోట సుధీర్‌కుమార్‌కి మ హాత్మా జో ్యతిరావు పూలే ఎక్సెలెన్స్ పురస్కారం 2023 ను ఎంపిడిఒ నరసింహరావు,ఎంఇఒ సుధీర్‌కుమార్ చేతులు మీదుగా అందుకున్నారు. మహాత్మజో ్యతిరావుపూలే జన ్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పూలే టీచర్స్ పెడరేషన్ విద్య, సాధికారత,బాలల హక్కులు,బడి బయట పిల్లలులేని సమాజం కోసం కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేసినట్లు అధికారులు తెలిపారు.ఈ పురస్కారం అందుకున్న గండికోట మాట్లాడుతు చదు వుతోనే చరిత్ర మారుతుందని ప్రతి ఒక్కరు చదువుకోవాలని వారు కోరారు. రెండు దశాబ్దాల క్రితమే చదువు యొక్క ఆవశ్యకతను చాటి చెప్పిన జో ్యతిరావు పూలే,సాయిత్రిబాయి పూలే దం పతుల పేరుతో పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈకార్య క్రమంలో సిఆర్‌పిలు పాల్గొన్నారు.




## 23న అన్న క్యాంటీన్ ప్రారంభం



**వింజమూరు,ఏప్రిల్20ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గం అన్ని రకాల అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ వింజమూరు కేంద్రంగా విఆర్ ఫంక్షన్ ప్లాజా సమీపంలో పేద ప్రజల ఆకలిని తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటుకు సిద్ధం చేశారు. అన్ని వసతులతో దాదాపు మోడల్‌క్యాంటీన్ నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఈనెల 23న ఉదయం 12గంటలకు అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తారని సురేష్ తెలిపారు. ఇప్పటికే ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదయగిరి, వింజమూరు, దుత్తలూరు, వరికుంటపాడు, కొండాపురం, జలదంకి మండలాల్లో విద్య, వైద్యం, క్రీడారంగం, రైతులకు చేయూత , నిరుద్యోగ యువతీయువకులకు ఉపాది శిక్షణా కార్యక్రమాలు అందిస్తూ ప్రజల మనిషిగా నిలిచిన కాకర్లకు మండల ప్రజలు శుభాభినందనలు తెలుపుతున్నారు.

## నాడు నేడు పనులను వేగవంతం చేయండి



**చేజర్ల, ఏప్రిల్20ప్రభాతవార్త:** మండలంలో జరుగుతున్న నాడు-నేడు పనులను వేగవంతంగా పూర్తిగా చేయాలని ఎంపిడిఒ ఎన్.విజయలలిత పేర్కొన్నారు. గురువారం ఆమె పంచాయతీరాజ్ ఎఇ జయరామిరెడ్డి, ఎంఇఒ జి.శ్రీనివాసులుతో కలిసి నాడు-నేడు పనులు జరుగుతున్న పాఠశాలలను పరిశీలించారు . పాఠశాలల్లో జరుగుతున్న పనులు , మంజూరైన నిధులు , పనులు ఆలస్యం కావడానికి గల కారణాలను తెలుసుకున్నారు . నిధులున్న చోట సిమెంటు లేదని, పనులు ఎలా చేయాలంటూ పలువురు ఉపా ధ్యాయులు వారి దృష్టికి తెచ్చారు. పాఠశాలలను పునఃప్రారంభించే లోగా మరుగుదొడ్లు, మేజర్, మైనర్ రిపేర్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు . నాడునేడు పనులు జరుగుతున్న పాఠశాల ఉపాధ్యాయులు వేసవి సెలవుల్లో కూడా పనులు చేయించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ప్రతి ఒక్కరూ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఇంజనీరింగ్ సిబ్బంది అందుబాటులో ఉంటూ పనులను వేగంగా జరిగేలా చూడాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు పొంగూరు హరీష్, పీర్ల వాసు, ఆరెడ్డుల నవీన్, విజయలక్ష్మి, పలు గ్రామాల ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఉత్తీర్ణత, ఉద్యోగ కల్పనే డిబిఎస్ లక్ష్యం



**కావలి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు ఉద్యోగం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకొని కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల పయనిస్తుందని కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు తెలిపారు. డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో ప్రముఖ పేరెన్నికగన్న కంపెనీలు ఇంటర్వ్యూలు కళాశాలలో శుక్రవారం జరుగుతాయని తెలిపారు. 2019-20,21, 22, 23 సంవత్సరాలలో ఉత్తీర్ణులైన వారు, ఫైనల్ పరీక్షలు రాసే వారు టెన్త్,ఇంటర్, డిప్లమో, ఐటిఐ ఏదైనా డిగ్రీ అర్హత కల్గిన ప్రతి అభ్యర్థి ఇంటర్వ్యూలలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు, ఎవో రమేష్‌బాబు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నాగకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## స్టోన్ ప్లాంటేషన్ పరిశీలించిన ఆర్‌డిఒ



**అనంతసాగరం,ఏప్రిల్20ప్రభాతవార్త:** మండలంలోని బెడుసుపల్లిలో భూ రీసర్వే పను లు పూర్తిచేసి రైతులు చూపించిన హద్దుల మేరకు స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా మండలంలో భూరీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో త్వరితగతిన స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆమె సూచించారు. డిప్యూటీ ఇన్స్‌పెక్టర్‌ఆఫ్ సర్వేయర్ శ్రీనివాసమూర్తితదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు అండగా ఎంపీ ఆదాల



**నెల్లూరు సిటీ,ఏప్రిల్20,ప్రభాతవార్త** నిరుపేద దళితులైన గిరిజనులకు అండగా నిలుస్తున్న ఎంపీ నెల్లూరు రూరల్ వైసీపీ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌పి ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవి ధన్యవాదాలు తెలిపారు.నెల్లూరు రూరల్ 12వడివిజన్ మంగళదిబ్బ(ఎన్‌వి గార్డెన్స్)లో అగ్నికి అహుతైన కారణంగా సర్వస ్వం కోల్పోయిన మూడు గిరిజన కుటుంబాలకు నెలకు సరిపడా బియ్యం,దుప్ప ట్లు,వస్త్రాలు,నిత్యావసర సరుకులను ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో అందజేశారు.ఈ సందర్భంగా పాలకీర్తి రవి మాట్లాడుతూ గిరిజన కుటుంబాలను ఆదుకోవాలని ఆర్థిక సహాయం చేయ్యాలని ఎంపీ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.వెంటనే స్పందించిన ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి,విజయడైరీ చైర్మన్ రంగారెడ్డి,బట్టేపాటి నరేంద్రరెడ్డి,గిరిజన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారన్నారు.అదే విధంగా హౌసింగ్ డిఇ,ఎమ్మార్వో తదితర సంబంధిత అధికారులతో మాట్లాడి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వంసహకారం అందేందుకు ఏర్పాటు చేయమని ఆదేశాలు ఇచ్చామన్నారు.ఎస్టీ సెల్ సంఘ నాయకులతో పాటు గిరిజన కుటుంబాలు మాణికుల రమణమ్మ,పేర బుజ్జమ్మ,కట్ట సంపూర్ణమ్మ తదితర కుటుంబ సభ్యులు ఎంపీఆదాలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలాజీ,గిరిజన సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు కట్ట అశోక్,మాజీ సర్పంచ్ యనమల హరిబాబు,స్వర్ణ ప్రసాద్,మేలింగ్, పౌల్,ఇండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సియంగా చంద్రబాబునాయుడు కావాలి



**కావలి రూరల్, ఏప్రిల్ 20 ప్రభాత వార్త** రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరగాలంటే రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించు కొని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని చేసుకోవాలని కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవం సందర్భంగా డాక్టర్ ఎన్.ప్రభా కర్‌నాయుడు ఆధ్వర్యంలో గురువారం డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడారు. నవాంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలంటే అనుభవజ్ఞులు, జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలువున్న నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ముఖ్యంగా యువత, మహిళలు శక్తివంచన లేకుండా కృషి చేసి రాబోవు ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల వారికి రాజకీయ రంగంలో ఎన్నో అవకాశాలు కల్పించి ఎన్నో పదవులు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన నన్ను మున్సిపల్ చైర్మన్‌గా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ మస్తాన్, ఒంగోలు రమేష్ సంఘమిత్ర హాస్పిటల్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.శివకుమార్, డాక్టర్ షాలిని, దంత వైద్యులు డాక్టర్ వినయ్ వినో ద్‌బాబు, పిఆర్వో అక్కిలిగుంట ఆనంద్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రూరల్‌లో టీడీపీ జెండాను ఎగురవేస్తాం

**నెల్లూరు ఏప్రిల్ 20, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తామని టీడీపీ నాయకుడు కోటంరెడ్డి.గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదినంగా సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి దాదాపు 750 మంది రక్తదాతలు తరలివచ్చారన్నారు. తమకున్న పరిమిత ఏర్పాట్లు కారణంగా 405మంది రక్తదానం చేశారని, మిగిలిన వారికి సమయం ఏర్పాట్లు సరిపోకపోవడం వల్ల మిగిలిపోయారన్నారు. వారందరికీ తన తరపున క్షమాపణలు చెపుతున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో చంద్రబాబు సీఎంని చేసేందుకు ప్రతి ఒక్కరు కష్టపడాలని పిలుపునిచ్చారు. కార్యకర్తగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలకు ఏ అవసరం ఉన్నా తన వంతు సహాయం అందిస్తానన్నారు.

## సంజీవిని రధాన్ని ప్రారంభించిన చంద్రబాబు



**ఉదయగిరి ఏప్రిల్ 20 ప్రభాతవార్త** మార్కాపురం నందు జరిగిన నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలలో భాగంగా గురువారం 20 వ తేది ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన కాకర్ల చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు టిడిపి నాయకులు కాకర్ల సురేష్ యువనేత నారా లోకేష్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించుటకు రూపొందించిన సంజీవిని రథం ను తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా నారాచంద్ర బాబునాయుడు ఎంతో ఆసక్తి కరంగా సంజీవిని ఆరోగ్య రథం ద్వారా ఉచితంగా అందించు వైద్యసేవలను వివిధ వైద్యపరీక్షల గురించి కాకర్ల సురేష్‌ని అడిగి తెలుసుకొని అభినందించడం జరిగింది.ఈకార్యక్రమంలో కాకర్ల సురేష్ మాట్లాడుతు ఇప్పటికే ప్రజలకు చేరువయ్యే విధానంలో తమ ట్రస్టు ద్వారా అనేక సేవలను అందిస్తున్నామని భవిష్యత్తులో మరింత సేవలను ప్రజలకు చేరువ చేస్తామని తెలిపారు. సంజీవిని ఆరోగ్య రథం ద్వారా పేదలకు వైద్యం సంపూర్తిగా అందించే విధంగా కృషి చేస్తామని దూర ప్రాంతాల వైద్యశాలలకు వెళ్ళలేని వారికి సంజీవిని ఆరోగ్య రథం ద్వారా వైద్యసేవలు అందిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.


## టిడిపి ఆధ్వర్యంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

**కందుకూరు,ఏప్రిల్20,ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి,టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు టిడిపి నేతలుఘనంగా నిర్వహించారు.ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం కార్యాలయంలో కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు.పట్టణ పార్టీ నేతలు ఎన్టఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి పలుకార్యక్రమాలు చేయడం జరిగింది.నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు.పలువురు వికలాంగులకు ట్రైసైకిళ్లను అందజేశారు.

## శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కందుకూరు,ఏప్రిల్20,ప్రభాతవార్త** కందుకూరు మార్కెట్ కమిటీ గోదాములో శనగల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.గురువారం శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.శనగ సాగుచేసిన రైతులు ఈ కేంద్రంలో నిల్వచేసుకోవచ్చునని లేదా అమ్ముకోవచ్చునని పేర్కొన్నారు.

## రామాయపట్నంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**ఉలవపాడు,ఏప్రిల్20,ప్రభాతవార్త** మండలంలోని రామాయపట్నం పంచాయతీ సచివాలయం పరిధిలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొన్నారు.గడపగడపకు తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు.అర్హత కలిగి సంక్షేమ పథకాలు అందనివారు తమ దృష్టికి తీసుకువస్తే అర్హత ఉన్నవారికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాసాని గోవిద్,ఎంపీపీ వాయిల మస్తానమ్మ,జడ్పీటీసీ చేవూరి అరుణ,అన్ని పంచాయతీల సర్పంచులు,మండలస్థాయి అధికారులు,సచివాలయ ఉద్యోగులు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.